


PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 28 | శనివారం 2, మే 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari


## మహిళా రిజర్వేషన్ అమలుకు

# కట్టుబడి ఉన్నాం

### - సీఎం చంద్రబాబు

అమరావతి మే 01: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా కృష్ణా జిల్లా పమిడిముక్కలలో ఏర్పాటు చేసిన 'ప్రజా వేదిక' సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఉన్నది వైసీపీ కాదని, అదో గొడ్డలి పార్టీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులు రాజకీయాలకు పనికిరారని, వైసీపీ అధినేతకు మానసిక సమస్యలు ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు. తాము ప్రజాధనంతో నిర్మించిన ప్రజావేదికను రెండు గంటల్లో కూల్చివేయడమే వారి విధ్వంసకర మనస్తత్వానికి నిదర్శనమని ఆరోపించారు. తాము రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే, ఆ పార్టీ అధికారంలోకి వచ్చి విధ్వంసం సృష్టించిందని మండిపడ్డారు. తెల్లవారుజామున నిద్ర లేస్తూనే.. సాక్షి టీవీలో మాజీ మంత్రి వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని వేశారని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. అయ్యో అనుకున్నాను.. రెండు



గంటల తర్వాత ఇదే వారంతా మాట్లాడారని తెలిపారు. వివేకా కూతురు విచారణ చేయాలని, అనుమానం ఉందని కోరితే.. విచారణ చేయించామని అన్నారు. గొడ్డలితో దారుణంగా నరికి చంపినట్లు అధికారుల


2 లో


## అమరావతికి నిధుల కేటాయింపుపై

# సజ్జల ఆగ్రహం

అమరావతి మే 01: అమరావతి అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర కేబినెట్ దాదాపు రూ. 2,400 కోట్ల నిధులు మంజూరు చేయడంపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు గుప్పించారు.హౌకేబినెట్ నిర్ణయాలు విచిత్రంగా ఉన్నాయని, ఇవి కేవలం చంద్రబాబు గారి 'సంపద సృష్టి' కోసమే తప్ప ప్రజల కోసం కాదని ఆయన ఆరోపించారు. సచివాలయ భవనాల గ్లాస్ క్లాడింగ్ వంటి పనుల కోసం రూ. 2,400 కోట్లకు పైగా కేటాయించడమేంటని సజ్జల విస్మయం వ్యక్తం చేశారు. ప్రజాధనాన్ని కేవలం భవనాల అలంకరణకే ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్వహణకు నిధులు లేవని చెబుతూ వాటిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్న ప్రభుత్వం, మరోవైపు రాజధాని భవనాల కోసం వేల కోట్లు ఎలా ఖర్చు చేస్తుందని ఆయన ప్రశ్నించారు. అమరావతిని 'భ్రమరావతి'గా అభివర్ణిస్తూ, చంద్రబాబు



తన సొంత ప్రయోజనాల కోసం కృష్ణా నదిలా నిధులను అక్కడికి మళ్లిస్తున్నారని ఎద్దేవా చేశారు. భూములు దోచుకునే బరితెగింపు పెరిగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సిలిండర్ ధర పెంపు పై

# రాహుల్ ఆగ్రహం



న్యూఢిల్లీ మే 01 : కేవలం మూడు నెలల్లోనే వాణిజ్య సిలిండర్ ధరను 81 శాతం పెంచారని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఈ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. వాణిజ్య సిలిండర్ ధరను ఒక్కరోజులోనే రూ.993 పెంచారని, ఇది కచ్చితంగా ఎన్నికల బిల్లు అని ఎద్దేవా చేశారు.హౌ

ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయని తాను ముందే హెచ్చరించానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకు నిదర్శనమే నేడు వాణిజ్య సిలిండర్ ధర పెంపు అని తెలిపారు. రూ.993 పెరగడమంటే, ఇది ఒకరోజులో నమోదైన అతిపెద్ద పెరుగుదల అని ఆయన అన్నారు. ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటి వరకు ధర రూ.1,380 పెరిగిందని ఆరోపించారు. అంటే గత మూడు నెలల కాలంలో 81 శాతం పెరుగుదల నమోదైనట్లు చెప్పారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడం వల్ల ఈ ప్రభావం చిన్న చిన్న వ్యాపారులపై తీవ్రంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. టీ దుకాణాలు, చాయ్-టిఫిన్ డబ్బాలు, హోటళ్లు, బేకరీలు, మిఠాయి దుకాణాలు తదితర వాటిపై ప్రభావం పడుతుందని అన్నారు. తద్వారా ఇది సామాన్యులకు కూడా భారంగా మారుతుందని అన్నారు.

## దేశంలోనే అత్యధికంగా

# పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఏపీ

### - హోం మంత్రి అనిత



పాయకరావు పేట , మే 1: దేశంలోనే అత్యధికంగా పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు .పాయకరావుపేట నియోజకవర్గంలో హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం పర్యటించారు. కోటవురట్ల మండలం రామచంద్రపురం గ్రామంలో హోం మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. రామచంద్రపురం గ్రామంలో హోం మంత్రి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం రామచంద్రపురం గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కోటవురట్ల మండలం సుంకుపురు గ్రామంలో గంగమ్మ తల్లి పండగ సందర్భంగా అమ్మవారిని అనిత దర్శించుకున్నారు. హోం మంత్రి మాట్లాడుతూ... అంకితభావం, కృషితో సమాజాన్ని ముందుకు నడిపిస్తున్న శ్రామిక సోదర సోదరీమణులందరికీ అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులు, కర్షకులే దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది అని అన్నారు. రెండోసారి పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా తనకు అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబు, నారా లోకేశ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పొలిట్‌బ్యూరో


2 లో


# కేసీఆర్ హైడ్రా నిబంధనలను చదువుకో

### -టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్



హైదరాబాద్ మే 01 : హైడ్రా నిబంధనలను కేసీఆర్ చదువుకోవాలని చెరువులను కబ్జాల నుంచి విముక్తి చేస్తే కేసీఆర్ కు వచ్చిన ఇబ్బంది ఏమిటి అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ ప్రశ్నించారు. రాజకీయ ఉనికి కోసమే కేసీఆర్ బయటకు వస్తున్నారని ఎద్దేవా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లోని చెరువుల కబ్జాల విముక్తి కోసం ప్రభుత్వం చేపట్టిన హైడ్రా చర్యలపై కేసీఆర్ అభ్యంతరం చెప్పడాన్ని పీసీసీ చీఫ్ తప్పుపట్టారు. నగరం చుట్టూ ఉన్న చెరువులను బీఆర్ఎస్ నాయకులే కబ్జా చేశారని, అందుకే హైడ్రా వల్ల ఆ పార్టీ నేతలకు ఇబ్బంది కలుగుతోందని ఎద్దేవా చేశారు. చెరువులను కబ్జాల నుండి విముక్తి చేస్తే కేసీఆర్ కి వచ్చిన ఇబ్బంది ఏంటని ఆయన నిలదీశారు. హైడ్రా నిబంధనల గురించి కేసీఆర్ చదువుకుంటే మంచిదని హితవు పలికారు. టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) అధ్యక్షురాలు కవిత వల్లే కేసీఆర్ మళ్లీ మేల్కొంటున్నారని, ఆమె భయం వల్లే ఆయన బయటకు వస్తున్నారని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో కవితకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కేసీఆర్ ప్రజల కోసం కాకుండా రాజకీయ ఉనికి కోసమే బయటకు


2 లో

# సంపాదకీయం

## అప్పులు తీర్చడమెలా... అన్న ఆలోచనేదీ ?

అప్పులు తీర్చడమెలా..రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమెలా... అన్న ఆలోచన ప్రభుత్వాలు చేయడం లేదు. కెసిఆర్ చేసిన అప్పుల గురించి ప్రశ్నించినప్పుడు ఆస్తులు సృష్టి స్తున్నామని అనేవారు. ఎపిలో చంద్రబాబుది కూడా అదే పాలసీ. కెసిఆర్ అప్పులు చేసి దివాళా తీసాడని ఆరోపించి, అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి అంతకు మించిన అప్పులు చేస్తున్నారు. చంద్రబాబు కూడా అదే కోవలో ఉన్నారు. జీతాలు, భత్యాలకు డబ్బులు లేవు. ఉచిత పథకాలకు మాత్రం చేతికి ఎముక లేదన్నంతగా దోచిపెడు తున్నారు. ఈ లెక్కన మరో వదందేళ్ల యినా అప్పులు తేరవు. వీరు సృష్టించిన ఆస్తులు అప్పులు తీర్చలేవు. ఉన్న భూములను తెగనమ్మేస్తున్నారు. ప్రధానంగా ఖర్చులు తగ్గించుకుని అప్పులు లేకుండా చేసుకునే ప్రణాళికలు రచించాలి. అప్పులు తీర్చడం ప్రథమ కర్తవ్యం కావాలి. ఇందు కోసం కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలు అధికారం అప్పగించింది అప్పులు చేయడానికి కాదని గుర్తించాలి. పాలన పేరుతో రాష్ట్రాలను దివాళా తీయించే అధికారం రేవంత్‌కి, చంద్రబాబుకు లేదు. అలాగే దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టే ప్రయత్నాలను మోడీ కూడా సమర్థించరాదు. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయరంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయరంగాన్ని ఆధునీకరించాలి. రైతులు పండించిన ధాన్యాన్ని సక్రమంగా కొనడం లేదు. దానిని ప్రజలకు చేరవేయడం లేదు. గతంలో లాగా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా.. అధికారంలో ఉన్నవారు పట్టించుకోక పోవడం వల్లనే రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోయాయి. నెలనెలా వడ్డీలకే వేలకోట్లు తగలేయడం వల్ల ఒక్క అభివృద్ధి పని జరగడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా కేంద్రం పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది. విపక్షంలో ఉన్నవారు మరిన్ని ఉచిత పథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. ఈ పథకాలు కొంప ముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయి స్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడానికే ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కడం లేదు. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా తీస్తున్నాయి. ఖర్చులు తగ్గించుకోవడం కోసం ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలు, ఎంపిలకు ముందు పెన్షన్లు రద్దు చేయాలి. రాజకీయ ప్రాపకం కోసం అందరికీ కేబినేట్ హోదాతో సలహాదారులను నియించుకోవడం పక్కన పెట్టాలి. అలాగే వీరి జీతభత్యాలను కూడా కనీసానికి తగ్గించాలి. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్న వేళ, సలహాదారులకు లక్షల్లో జీతాలు తగలేయడం సరికాదు. ఇందుకోసం ఉన్న భూములను తెగనమ్మడం, లిక్కర్ ధరలు పెంచడం, భూముల రిజిస్ట్రేషన్ ధరలు పెంచడం, పరోక్షంగా పన్నులు బాదడం వంటి చర్యలకు ఒడిగడుతున్నారు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఇందులో అసలు లబ్దిదారుల కన్నా అనర్హులే ఎక్కువ మంది ఉన్నారు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం కూడా ముఖ్యమే. తాజాగా తెలంగాణలో మరో ఇద్దరు సలహాదారులను నియమించారు. ఇప్పటికే ఉన్నవారికి తోడు మరో ఇద్దరికి పునరావసం కల్పించాల్సిన అసవరం ఏమొచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండున్న రేండ్లలో 14మంది సలహాదారులుగా నియమితులయ్యారంటే.. వారు ఏంచేస్తారని జనం ప్రశ్నించాలి. వీరంతా క్యాబినెట్ హోదా ఉన్నవారే కావడంతో జీతాలు, భత్యాలు సరేసరి. ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్యకు దాదాపు సమానంగా సలహాదా రులు ఉన్నారు. వీరంతా లక్షలకు లక్షల జీతాలు, భత్యాలూ అందుకుంటున్నారు. సలహాదారులు రాష్ట్ర ఖజానాకు తీవ్ర ఆర్థికనష్టం కలిగిస్తున్నారని ఎన్నికల ముందు చెప్పిన రేవంత్.. ఇప్పుడు మళ్లీ పలువురిని సలహాదారులుగా నియమించారు. అప్పులు తెచ్చి మరీ సలహాదారులకు జీతభత్యాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలు ఇంతమంది సలహా దారులను ఎందుకు నియమిస్తున్నారు. వారు ఏం చేస్తున్నారనేది ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు పోస్టులు సృష్టించిమరీ ఎందుకు నియమిస్తున్నారన్నది అర్థం కాదు. కెసిఆర్ చేసిన పనినే రేవంత్ కూడా చేస్తున్నారు. సూర్య దేవర ప్రసన్నకుమార్‌ను ఆగమేఘాల పై ఢిల్లీ నుంచి తీసుకొచ్చి బాధ్యతలు అప్పజెప్పారు. తాజాగా విహెచ్‌ను, రిటైర్డ్ డిజిపి శివప్రసాద్ రెడ్డిని సలహాదారులుగా నియమించారు. సలహా దారుల పోస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ పునరావాసం కోసం వాడుకొంటు న్నది. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. తర్వాత మూడు రోజులకే ఏడుగురు సలహాదారులను తొలగించారు. 'రాష్ట్ర ఖజానాకు తీవ్ర ఆర్థికనష్టం కలిగించడంలో సలహాదారుల పాత్ర ఉన్నదని ఆనాడు చెప్పారు. జనవరి 20న అంటే అధికారంలోకి వచ్చిన నెలన్నరకు సీఎం తనకు నమ్మకస్తుడైన వేం నరేందర్‌రెడ్డిని ప్రధాన సలహాదారుగా నియమించారు. క్యాబినెట్ హోదా కల్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షబ్బీర్ అలీకి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీ శాఖల ప్రధాన సలహాదారుగా, మరో సీనియర్ నేత హర్కర వేణుగోపా ల్‌ను ప్రొటోకాల్, ప్రజాసంబంధాల సలహాదారుగా నియమించి క్యాబినెట్ హోదా ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికల ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఏపీ జితేందర్‌రెడ్డిని ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా, బీఆర్ఎస్ నుంచి వచ్చిన పోచారం శ్రీనివాసరెడ్డిని వ్యవసాయ శాఖ సలహాదారుగా, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన కేశవరావును పబ్లిక్ ఎఫైర్స్ సలహాదారుగా నియమించారు. మరో మాజీమంత్రి సుదర్శన్ రెడ్డిని కూడా సలహాదారుగా నియమించారు. వీరంతా ఏం సలహాలు ఇస్తారు. తెలంగాణ గట్టెక్కడానికి ఏం చేస్తారన్నది ప్రశ్న. ఖజానాకు గండిపడుతుంటే కొత్తగా ఖర్చులు చేయడం వల్ల ప్రజలపై భారం పడుతుంది. దీనిని లోచించాలి. ఇలాంటి వారిని ప్రజల నెత్తిన రుద్దడం సరికాదు. ఖర్చులు తగ్గించడానికి అవసరమైతే ఓ కన్సల్టెన్సీని నియమించడం మంచిదేమో.

# విద్యాశాఖలో లోకేశ్ మార్క్

**- రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దడమే లక్ష్యమన్న లోకేష్**

**- సీఎం, మంత్రి ఫొటోలు లేకుండా విద్యార్థుల ఫొటోలతోనే పేపర్ ప్రకటనలు**

**- ప్రభుత్వ పథకాలకు డొక్కా సీతమ్మ, సర్వేపల్లి వంటి మహనీయుల పేర్లు**

**- స్కూల్ వస్తువులపై నేతల ఫొటోలు, పార్టీ రంగులు ఉండకూడదు**



అమరావతి మే 01 :ఆంధ్ర ప్రదేశ్ విద్యావ్యవస్థలో నూతన శకానికి నాంది పలుకుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిభను చాటిచెబుతూ, రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో ఆయన కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల వివరాలతో ప్రముఖ దినపత్రికల్లో పూర్తి పేజీ ప్రకటనలు ఇవ్వడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సాధారణంగా ప్రభుత్వ ప్రకటనలంటే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల ఫొటోలు, ప్రభుత్వ నినాదాలతో నిండి ఉంటాయి. కానీ, ఈ ప్రకటనలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. వీటిలో ఎక్కడా సీఎం చంద్రబాబు నాయుడు గానీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఫొటోలు గానీ కనిపించవు. కేవలం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలు, వారు చదివిన ప్రభుత్వ పాఠశాలల వివరాలను మాత్రమే ప్రముఖంగా ప్రచురించారు. "ప్రభుత్వ విద్యాలయాలు సగర్వంగా నిలబడి" అనే ఆత్మవిశ్వాసం మినహా ఎలాంటి రాజకీయ ప్రచార ఆర్భాటాలకు తావివ్వలేదు. ఈ విధానం ద్వారా విద్యార్థుల ప్రతిభకే అసలైన గుర్తింపు ఇస్తున్నామనే స్పష్టమైన సందేశాన్ని ప్రభుత్వం పంపింది.

**రాజకీయాలకు దూరం.. మహనీయులకు దగ్గర**

విద్యా రంగాన్ని రాజకీయ రంగులకు దూరంగా ఉంచాలనేది తన ప్రధాన లక్ష్యమని మంత్రి లోకేశ్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే స్పష్టం చేస్తున్నారు. ఈ ఆలోచనకు అనుగుణంగానే ప్రభుత్వ పథకాలకు మహనీయుల పేర్లు పెడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం' అని, విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే కార్యక్రమానికి 'డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' అని నామకరణం చేశారు. అదేవిధంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి స్ఫూర్తిప్రదాతల పేర్లను ఇతర పథకాలకు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అంతేగాక విద్యార్థులకు అందించే పుస్తకాలు, దుస్తువులు, ఇతర వస్తువులపై ముఖ్యమంత్రి, మంత్రుల ఫొటోలు గానీ, కూటమి ప్రభుత్వ రంగులు గానీ ముద్రించవద్దని లోకేశ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పారదర్శకత, జవాబుదారీతనం లక్ష్యంగా విద్యాశాఖను నడపాలని ఆయన భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా "అమ్మలా శిక్షణ, నాన్నలా రక్షణ" అందిస్తామని, తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఈ ప్రకటనల ద్వారా తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ చర్యల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాలను నిలపాలన్న మంత్రి లోకేశ్ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది.

# కర్ణాటక సీఎం గా సిద్ధరామయ్య కొనసాగుతారు



న్యూఢిల్లీ మే 01 : కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మల్లికార్జున ఖర్గే మరోసారి స్పందించారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉండబోదని తెలిపారు. నాయకత్వ సమస్యపై నెలకొన్న గందరగోళాన్ని పార్టీ అధిష్ఠానం కూడా త్వరలోనే నివృత్తి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిద్ధరామయ్య సీఎంగా కొనసాగుతారని, మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ఉండవచ్చని చెప్పారు. కర్ణాటక కాంగ్రెస్ నాయకులు తనను, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసి తమ అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపారు. లోక్ సభలో ఏఐసీసీ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు సరైన సమయంలో ఈ అంశంపై చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. మల్లికార్జున ఖర్గే ముఖ్యమంత్రి పదవి చేపడితే స్వాగతిస్తామని కర్ణాటక హోంమంత్రి జి. పరమేశ్వర అన్నారు. ఈ ప్రకటనపై కూడా ఖర్గే స్పందించారు. ముఖ్యమంత్రి కుర్చీ ఖాళీగా లేదని, కాబట్టి అలాంటి చర్చకు తావులేదని స్పష్టం చేశారు. తాను ముఖ్యమంత్రి కావాలని జి. పరమేశ్వరకు ఉండవచ్చు, మీరు (విలేకరులు) స్వాగతించవచ్చు, ఎవరైనా అంగీకరించవచ్చు కానీ ఈ విషయాలను నిర్ణయించేది సోనియా గాంధీ అని తెలిపారు.

# కేసీఆర్ హైడ్రా నిబంధనలను చదువుకో

వస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేస్తున్నామని చెబుతూనే, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేలా మహేశ్ గౌడ్ కొన్ని కీలక ప్రకటనలు చేశారు. రాష్ట్రంలో త్వరలోనే నామినేటెడ్ పదవుల భర్తీ ఉంటుందని, దీనిపై ఇప్పటికే కసరత్తు పూర్తయిందని తెలిపారు. ఇక అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న మంత్రివర్గ విస్తరణపై నిర్ణయం తీసుకునే అధికారం పూర్తిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని ఆయన స్పష్టం చేశారు.

# దేశంలోనే అత్యధికంగా పింఛన్లు ఇచ్చే రాష్ట్రం ఏపీ

సభ్యురాలిగా రెండవసారి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఎన్డీఏ ప్రభుత్వంలో గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నాయని హోం మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. రామచంద్రపురం గ్రామంలో కోటి 16 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. 2014 -19 సమయంలో పందూర్ బ్రిడ్జిని శంకుస్థాపన చేస్తే... మరలా ఎన్డీఏ ప్రభుత్వంలోనే బ్రిడ్జి పనులు పూర్తి చేశామని చెప్పారు.

పాయకరావుపేట నియోజకవర్గంలో ఎన్ ఆర్ ఈ జి యస్ రూ.40 కోట్లు, ఆర్ అండ్ బి నుంచి 40 కోట్ల రూపాయలతో వివిధ పనులు చేసినట్లు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పరిశ్రమల రాకతో పెద్ద సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయన్నారు. స్టీల్ ప్లాంట్ రాకతో ఈ ప్రాంతం రూపు రేఖలు మారనున్నాయని, కోటవురట్ల మండలంలో కూడా పరిశ్రమలు తీసుకొస్తామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

# జగన్ కు మానసిక జబ్బు వుంది

విచారణలో తేలిందన్నారు. గోడ, బెడ్, బాత్ రూం అంతా రక్తం.. చనిపోయే పరిస్థితిలో ఆయనతో సంతకాలు పెట్టించారని ప్రస్తావించారు. తీరిగ్గా ఆరోజు సాయంత్రం అక్కడకు వచ్చి.. ప్రత్యర్థులు చంపారని మాట్లాడించారని ధ్వజమెత్తారు.


అన్న మాటలు నమ్మి... ఆమె కూడా ప్రత్యర్థులపై అనుమానం వ్యక్తం చేశారని అన్నారు. నాన్న లేరు.. చిన్నాన్న లేరని మాట్లాడిన జగన్.. మరుసటి రోజు సాక్షిలో తన చేతిలో గొడ్డలి పెట్టి.. నారాసుర రక్త చరిత్ర అని రాస్తే ప్రజలు నమ్మారని తెలిపారు. గడచిన 22 నెలలుగా తమ కూటమి ప్రభుత్వం.. గత పాలనలో ధ్వంసమైన వ్యవస్థలను పునర్నిర్మిస్తూ ఏపీకి పునర్వైభవం తెచ్చేందుకు కృషి చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తున్నామని, భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లోనూ ఛార్జీలు పెంచబోమని మరోసారి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రజలపై ఏకంగా 9 సార్లు విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపిందని ఆయన గుర్తుచేశారు. తమ ప్రజా ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా పనిచేస్తోందని, ప్రజలిచ్చే సహకారమే తమకు పెద్ద శక్తి అని అన్నారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వాముల పనితీరును సీఎం అభినందించారు. పంచాయతీరాజ్‌లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మార్పులు తీసుకొచ్చారని, విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ సంస్కరణలు అమలు చేసి పదో తరగతిలో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించేలా చేశారని ప్రశంసించారు. ఇక నుంచి ప్రతి సమావేశంలోనూ ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల నుంచి నేరుగా సమాచారం తీసుకుంటానని కీలక ప్రకటన చేశారు. తాను టీమ్ లీడర్‌గా ఉన్నానని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా పనిచేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని హితవు పలికారు. అంతకుముందు, ముఖ్యమంత్రి చేతుల మీదుగా అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులకు, ఉత్తమ యాజమాన్యాలకు శ్రమశక్తి పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

నేటిపత్రిక PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# మాధవరం లో ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ కార్యక్రమం

## - స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు





సిద్ధవటం( ప్రజా సీమ) :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు ప్రకారం రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు సిద్ధవటం మండలం మాధవరం వన్ గ్రామపంచాయతీలోని పలు గ్రామాలలో ఉదయం 6 గంటల నుండి సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ చేసిన ఏపీ స్టేట్ నూర్ భాషా దూదేకుల / కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి, సిద్ధవటం సింగిల్ విండో అధ్యక్షుడు దారపునేని దశరథ నాయుడు, శ్రీ నిత్యపూజ స్వామి దేవాలయ చైర్మన్ జింగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్,యూనిట్ ఇన్చార్జి నాగూర్ బషీర్ భాష,పెగడ హరిప్రసాద్, సిద్ధవటం మండల మహిళా అధ్యక్షురాలు కమల్ బి మాధవరం గ్రామపంచాయతీ గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మామిళ్ల మురళి రాయల్ సుబ్బరామయ్య తెలుగుదేశం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి హత్య ఘటనపై జిల్లా ఎస్పీకి జాప్ జిల్లా కమిటీ సభ్యులు వినతి

## - జిల్లా జాప్ అధ్యక్షులు మాదాల వెంకటేశ్వర్లు



సిద్ధవటం( ప్రజా సీమ) : మదనపల్లి జిల్లా వి.కోట మండలంలో ఆంధ్రజ్యోతి పత్రిక విలేఖరి జగన్ మోహన్ రెడ్డి హత్య ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) నాయకులు కడప జిల్లా ఎస్పీ నచ్చేకేత్ విశ్వనాథ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లా జాప్ అధ్యక్షులు మాదాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్వి సూర్యనారాయణ రెడ్డి, జాప్ నాయకులు కలిసి ఎస్పీని కలిసి ఈ ఘటనపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించి, అన్ని విధాలుగా అండగా నిలవాలని, జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిరోధక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాప్ నాయకులు ఎస్ ఆర్ ప్రతాపరెడ్డి,భరత్ భూషణ్ రెడ్డి, ఎం. నాగేష్ నాయుడు, ఎస్వి రమణ, పి. దేవదానం, వి. మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల సాధనకు పోరాటం చేయాలి : ఘనంగా మే డే వేడుకలు



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:కార్మిక హక్కుల సాధన కోసం ప్రతి కార్మికుడు పోరాటం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని స్థానిక నాల్గు రోడ్ల కూడలిలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కులు, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు, విజయాలకు గుర్తుగా ప్రపంచమంతా మే డే వేడుకలు నిర్వహిస్తారన్నారు. శ్రమని గౌరవించడం, హక్కులు కాపాడుకోవడం, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా చైతన్యం కల్పించడమే మే డే ప్రధాన ఉద్దేశమన్నారు. కార్మిక శక్తి లేనిదే సమాజ పురోగతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా బాలాజీ, మండల అధ్యక్షుడు దస్తగిరి, ఉపాధ్యక్షుడు బుజ్జిబాబు, సహాయ కార్యదర్శి చలపతి, కార్యవర్గ సభ్యులు బాబా ఫకృద్దీన్, సుబ్బారావు, వెంకటేషు, శ్రీను, చిన్నోడు, రామాంజనేయులు, శివ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో చరిత్ర సృష్టించిన బ్రిలియంట్ హైస్కూల్

## - 23 మంది విద్యార్థులకు 500పైగా మార్కులు

## - అభినందించిన పాఠశాల యాజమాన్యం సహదేవరెడ్డి,రజిని






మదనపల్లె (ప్రజా సీమ) : ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన ఎస్.ఎస్.సి-2026 ఫలితాల్లో నీరుగట్టువారిపల్లెలోని బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు చరిత్ర సృష్టించారు.విద్యార్థులతో కలిసి పాఠశాల కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవరెడ్డి,ప్రధానోపాధ్యాయురాలు మొరుంపల్లి రజినిలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా శుక్రవారం సహదేవ రెడ్డి మాట్లాడుతూ మా పాఠశాల నుండి 53 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందులో 600 మార్కులకుగాను టి.హేమలత 571,జె.మేఘన 570,ఎస్.రఫియా అంజూమ్ 570,కె.హిమ బిందు 569,జె.రెడ్డి శ్రీ,ఎ.సుజాత 567,ఎం.నందిని 566 మార్కులు సాధించి సత్తా చాటగా,మొత్తం 23 మంది విద్యార్థులు 500 ఆపైగా మార్కులు సాధించడం,100 శాతం ఉత్తీర్ణత కైవసం చేసుకోవడం పాఠశాలకే గర్వకారణమన్నారు.సాధారణ విద్యార్థులచే ప్రతి ఏడాది అసాధారణ ఫలితాలు సాధిస్తున్నామని గుర్తుచేశారు.అంతేకాకుండా మా పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో సైతం రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం శుభసూచకమన్నారు.ఇంతటి గొప్ప ఫలితాలు సాధించడం వెనుక విద్యార్థినీ,విద్యార్థుల కఠోర శ్రమ,ఉపాధ్యాయుల నిర్విరామ కృషి దాగి ఉందన్నారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రశంసిస్తున్నామని,ఇంటర్మీడియట్లో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని తద్వారా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు.ఒక ప్రణాళిక బద్దంగా చదివితే ఏ పరీక్షలలోనైనా మంచి మార్కులు సాధించవచ్చునన్నారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ తమ పాఠశాల మరింత మెరుగైన ఫలితాల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఆయన వెల్లడించారు.పాఠశాల అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి

## నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు, కాడే చెంచయ్య నాయుడు




సిద్ధవటం (ప్రజా సీమ ): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వితంతువులకు, వికలాంగులకు పెద్ద కొడుకులా ప్రతినెల అర్హులైన పెన్షన్ దారులకు వారి ఇంటి వద్దనే వేకువ జామునే పెన్షన్ పంపిణీ చేస్తున్నారని బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు చెంచయ్య నాయుడు పేర్కొన్నారు మండలంలోని మిట్టపల్లి గ్రామంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి నాంది పలుకుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వృద్ధులకు వయోవృద్ధులకు వితంతువులకు దివ్యాంగులకు వారి ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం పట్ల ఇతర రాష్ట్రాల ప్రజా ప్రతినిధులు ఏపీ వైపు చూస్తున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాడే శ్రీనివాసులు నాయుడు, ఏ ఓబులేష్ నాయుడు, సచివాలయ ఉద్యోగులు టిడిపి నేతలు పాల్గొన్నారు

# పది పరిక్షల్లో శ్లోకా ఉత్తమ ఫలితాలు

## - కరస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి హర్షం



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: పదోతరగతి 2026 పరీక్షల్లో స్థానిక శ్లోకా పాఠశాల ఉత్తమ ఫలితాలు సాధించింది. దీంతో కరెస్పాండెంట్ బండి నవనీశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ విధ్యార్థులను ప్రోత్సాహం అందించారు. భవిష్యత్ లో మరింత రానించి, మంచి స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. చదువే అన్నిటికీ మూలమని, ఆ మూలని పది ఫలితాలు ఒక స్థభం లాంటిదని, తమ విధ్యార్థులు సాధించిన ఈ విజయాలు స్ఫూర్తిగా నిలవాలని కోరారు. ఫలితాల్లో బి.హరిని 586, డి. ధార్మికరెడ్డి 584, సి.నవీన్ కుమార్ 582, ఆర్ఎస్.అక్సా 580, పి.గోపిక సరయు 580 మార్కులతో విధ్యార్థులు తమ విజయాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.చంద్రశేఖర్ రెడ్డి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుని స్వేదం వెలకట్టలేనిది : డా.తులసిరెడ్డి


## - పారిశుధ్య కార్మికులకు సత్కారం



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: మానవ నాగరికత ప్రస్థానమంతా కార్మికుల కష్టంతోనే జరిగిందని, కార్మికుని స్వేదం వెలకట్టలేనిదని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీకి చెందిన శాంతి కుమారి, కుమార్ పారిశుధ్య కార్మికులకు తులసిరెడ్డి శాలువ కప్పి సత్కరించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు చేసే సేవ తల్లి సేవ కంటే ఎక్కువ అన్నారు. అలాగే కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతిమణి అలివేలమ్మ, నాయకులు డా.సుబ్రమణ్యం, దృవకుమార్ రెడ్డి, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వెంకటేషు, వేమారాజా, బద్రీ తదితరులు పాల్గొన్నారు.

# మానసాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

## - ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య స్వామి



సిద్ధవటంప్రజా సీమ :మానస దేవి ఆలయంలో మహిళలు పెద్ద ఎత్తున చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు సిద్ధవటం మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి కనుములోపల్లి సమీపాన వెలసిన శ్రీ మానసా దేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం పౌర్ణమి సందర్భంగా మహిళలు అమ్మవారిని పసుపు కుంకుమతో అలంకరించి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వీరయ్య మాట్లాడుతూ అమ్మవారికి పంచామృతాభిషేకం మంగళహారతి విశేష పూజలు వైభవంగా జరిగాయి తెలిపారు మానసా దేవి అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఎన్నో అద్భుతాలు జరిగి ఆయురారోగ్యాలతో ఉన్నారని తెలిపారు ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య మాట్లాడుతూ మానసా దేవి అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో పుణ్యఫలం అని మానసా దేవి అమ్మవారు కోరిన కోరికలు తీర్చే తల్లి అని ఆయన తెలియజేశారు అనంతరం వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మహిళల పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక


# పదో తరగతి ఫలితాల్లో సెవెన్ హిల్స్ విజయవిహారం

**- 572 మార్కులతో ఏ.హర్షిత ప్రతిభ**

**- అభినందించిన కరస్పాండెంట్ కె.రఘునాథ్ రెడ్డి**



మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో సెవెన్ హిల్స్ హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.ఈ సంద ర్భంగా శుక్రవారం కరస్పాండెంట్ కే.రఘునాథ్ రెడ్డి,ప్రధానో పాధ్యాయులు పి.సరోజమ్మలు అమెరికా నుండి వీడియో సందేశం ద్వారా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పరీక్షలకు హాజరైన అందరూ విద్యార్థులు పాస్ కావడంతో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు.ఇందులో 600 మార్కులకుగాను ఏ.హర్షిత 572,పి.లిఖిత 570,బి.నవ్య శ్రీ 553,ఎస్.జాస్మిన్ 549,పి.సనా 546,వి.భావన 543,ఇ.రోహిత 530,జి.జ్ఞాపిక 519 మార్కులతో ప్రతిభ కనబరిచారన్నారు.మా పాఠశాలలో మధ్యతరగతి,సాధారణ రైతు కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎక్కువగా విద్యను అభ్యసిస్తున్నారన్నారు.వారిలోని ప్రతిభను వెలికితీసి అద్భుత ఫలితాలు సాధిస్తున్నామన్నారు.ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది మా పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించడం గర్వంగా ఉందన్నారు.ఇంతటి అద్భుత ఫలితాలు వెనుక విద్యార్థులు నిరంతర శ్రమ,ఉపాధ్యాయుల కృషి,తల్లిదండ్రుల సహకారం ఎంతో ఉందన్నారు.భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.అమెరికా పర్యటనలో ఉన్న కారణంగా ఈ ఆనంద క్షణాలను విద్యార్థులతో కలిసి గడపలేకపోతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర క్రియాశీలకం

**- కార్మికుల హక్కుల పరిరక్షణకే మేడే**

**- బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ సెక్రటరీ ఎస్.రెడ్డీ సాహెబ్ వెల్లడి**




మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లి బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో మేడేని పురస్కరించుకొని పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.ప్రపంచ కార్మికదినం మేడే స్పూర్తితో కార్మిక హక్కులను రక్షించుకోవాలని మదనపల్లి బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ సెక్రటరీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పిలుపునిచ్చారు.మే డే సందర్భంగా మదనపల్లె బిల్డింగ్ వర్కర్స్ అసోసి యేషన్ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం నుంచి పట్టణంలోని మల్లికార్జున సర్కిల్,బెంగుళూరు బస్టాండు,టౌన్ బ్యాంకు,చిత్తూరు బస్టాండు, నిమ్మనపల్లి సర్కిల్ మీదుగా మిషన్ కాంపౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు.బాణాసంచా కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కార్మిక సంక్షేమ బోర్డులోని పతకాలలో 4 మాత్రమే కూటమి ప్రభుత్వం అమలు చేయడానికి అంగీకారం ఇచ్చిందని కావున మిగిలిన పథకాలను లబ్ధిదారులకు పునరుద్ధరణ చేసి వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.మదనపల్లెలో భవన నిర్మాణ కార్మికుల కార్యాలయానికి సొంత భవనం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని,సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు,పెయింటర్స్,కార్పెంటర్,రాడ్ బెండర్స్,సెంట్రింగ్,టైల్స్,గ్రానైట్,శానిటరీ,ఎలక్ట్రికల్,వెల్డింగ్,పిఓపి అనుబంధ అసోసియేషన్లు కార్మికులు పాల్గొ న్నారు.

# భాకరాపేటలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**- టిడిపి యువ నాయకులు తుర్ర ప్రతాప్ నాయుడు**



సిద్ధవటం ( ప్రజా సీమ ) : సిద్ధవటం మండలం పెద్దపల్లె గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో శుక్రవారం ఉదయం తెల్లవారకముందే పేదలకు ఎన్టీఆర్ వితంతు వికలాంగులు పింఛన్ భరోసా కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కాలే శ్రీనివాసులు నాయుడు టిడిపి యువ నాయకులు ప్రతాప్ నాయుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్రంలో కూటమి ప్రభుత్వంఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు దేశంలో ఎక్కడ లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే వికలాంగులకు 6000, దయాలసిస్ పేషెంట్లకు 10000, వితంతువులకు 4000 పంచడం గర్వించదగ్గ విషయమని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు దూసుకెళుతుందని రాష్ట్ర రాజధాని అమరావతి ఎంతో డెవలప్మెంట్ జరుగుతుందని వారన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోసం అహర్నిశలు పెట్టుబడుల కోసం చంద్రబాబు నాయుడు గారు , నారా లోకేష్ గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డెవలప్ కావాలని అహర్నిశలు కష్టపడుతున్నారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల శ్రమ బంగారం కన్నా విలువైంది

**- జనసేన నేత దాసరి రవిశంకర్**



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: కార్మికుల శ్రమ బంగారం కన్నా విలువైందని, వజ్రం కన్నా ప్రకాశవంతమైందని, ముత్యాల కన్నా అందమైందని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. శుక్రవారం కార్మిక దినోత్సవం సందర్భంగా భవన నిర్మాణ కార్మికులతో కలిసి మే డే వేడుకల్లో పాల్గొన్నారు. చెమట చుక్కలతో ప్రగతి చక్రాలను నడిపించే శ్రామికులకు వందనాలు తెలిపారు. దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్న కార్మిక, కర్షకుల కృషి అముల్యమైందని, కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి సాధించుకున్న గౌరవప్రదమైన దినోత్సవం మే డే అని అన్నారు.

# అత్యుత్తమ ఫలితాలకు కేరాఫ్ సాయివిద్యానికేతన్ హైస్కూల్

**- ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి ప్రశంసలు**

**- ఆరుగురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు**







మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గురువారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో మదనపల్లె పట్టణం,నీరుగట్టువారిపల్లిలోని శ్రీ సాయివిద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నుండి ఆరుగురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించగా ఆ విద్యార్థులకు ధాత్రి ఫౌండేషన్ నిర్వాహకురాలు డాక్టర్ స్వాతి చక్రపాణి ఆధ్వర్యంలో 30 వేల రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతులను అంద జేశారు.శుక్రవారం స్థానిక దాత్రి కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమానికి అనంత చారిటబుల్ ట్రస్ట్ వస్త్రలత శంకర్,కాకర్ల సురేష్ ల సహకారంతో ఒక్కొక్క విద్యార్థికి రూ. 5 వేలు చొప్పున ఆరుమందికి రూ.30 వేలు నగదు ప్రోత్సాహక బహుమానాన్ని,ఇంటర్మీడియట్ చదువుకోసం పాఠశాల కరస్పాండెంట్ మోడెం శ్రీనివాస రావుతో కలసి అందజేయడం జరిగింది.అదేవిధంగా భవిష్యత్తులోనూ ఉన్నత చదువులు చదువుకునే సమయంలో ఏదైనా ఆర్థిక ఇబ్బందులు వచ్చిన పాఠశాల యాజమాన్యంతో కలిసి సంప్రదిస్తే తమవంతు సహాయ,సహకారాలు అందిస్తామని దాత్రి ఫౌండేషన్ నిర్వాహకురాలు స్వాతి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కష్టపడి చదివి పదవ తరగతిలో ఏ.విష్ణుప్రియ 586 మార్కులు,టి.జాహ్నవి 586,ఏ.రేణుక 585,ఎన్.మహేష్ 571,ఎం.సతీష్ కుమార్ 566,ఎం. జాహ్నవి 566 మార్కులు సాధించారని గుర్తు చేశారు.ఉత్తమ మార్కులు సాధించడం పట్ల శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో మరింత బాధ్యతగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం హైస్కూల్ కరస్పాండెంట్ మోడెం శ్రీనివాసరావు మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించడానికి నగదు ప్రోత్సాహక బహుమానాన్ని విద్యార్థులకు అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఇందుకు సహాయ,సహకారాలు అందించిన అనంత చారిటబుల్ ట్రస్ట్ మరియు దాత్రి ఫౌండేషన్లకు కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులు ఇదే స్ఫూర్తితో చక్కగా చదువుకొని మంచి స్థాయికి ఎదగాలని సూచించారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు,విద్యార్థుల తల్లిదండ్రులకు,ఫౌండేషన్ మరియు పాఠశాల సిబ్బందికి భోజనాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ స్వాతి చక్రపాణి,ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి,మహబూబ్ బాషా, బి.వి.రమణలు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సనాతన ధర్మాన్ని పెంపొందించడమే లక్ష్యం

**- కొలాబ్రేషన్ హెడ్ కే.ప్రదీప్ కుమార్ స్పష్టం**

**- ఘనంగా సనాతన స్కూల్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభం**






మదనపల్లె (ప్రజా సీమ) : బాల్యం నుంచే పిల్లలకు సనాతన ధర్మం,విలువల గురించి బోదించి వారిని సన్మార్గంలో నడిచే విధంగా ప్రోత్సహించడం కోసం శాస్రోక్తంగా సనాతన స్కూల్ ప్రైవేట్ లిమిటెడుని ప్రారంబించడం జరిగిందని కొలాబ్రేషన్ హెడ్ కే.ప్రదీప్ కుమార్ ప్రకటించారు.శుక్రవారం స్థానిక గొల్లపల్లె బైపాస్ రోడ్డు నందు అక్షయ ఫంక్షన్ హాల్ సమీపంలో కిసాన్ బాస్కెట్ సూపర్ మార్కెట్ పైన శుక్రవారం నుంచి అందుబాటులోకి వచ్చిందన్నారు.ఈ సందర్భంగా కే.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ సనాతన స్కూల్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ఫౌండర్ సీఈవో సి.జోష్న లక్ష్మీబాయి సహకారంతో పిల్లలకు ఆన్లైన్ క్లాసుల ద్వారా కార్టూన్ మరియు యానిమేషన్ నెట్వర్క్ సహాయంతో వారిని ప్రభావితం చేసే విధంగా ఈ తరగతులు జరుగుతాయని వివరించారు.పిల్లలు సులభంగా అర్థం చేసుకొని అనుసరించే విధంగా యానిమేషన్ పద్ధతిలో కార్టూన్ నెట్వర్క్ ద్వారా ఈ ఆన్లైన్ తరగతులు కోనసాగుతాయని వెల్లడించారు.ఇందులో 8 విభాగాలు ఉంటాయని తెలుగు,ఇంగ్లీష్,హిందీ, తమిళం,కన్నడ,మలయాళం భాషల్లో విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందన్నారు.అనంతరం ఎన్.చంద్రప్రియ మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలు బాల్యం నుంచి ఫోను,టీవీ,ఆన్లైన్,ఇంటర్నెట్ కు బానిసలవుతున్న నేపథ్యంలో వారికి సనాతన ధర్మము వాటి విలువలు,మన పూర్వికులు,పెద్దల సాంప్రదాయ పద్ధతులను వారికి దగ్గర చేసి నడుచుకునేలా అలవర్చడమే ఈ స్కూల్ యొక్క ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి పెద్దలపట్ల పిల్లలు అవలంబించాల్సిన పద్ధతులు,ఏవిధంగా గౌరవించాలి, బాధ్యతలు,జ్ఞానం,సహనంతో పాటు హిందూ సంస్కృతి,వేద మంత్రాలు,ధర్మం గురించి తెలియజేసి వాటిని అనుసరించటం వల్ల కలిగే గొప్ప ప్రయోజనాలను తెలియజేయడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు.నేటి పిల్లలే రేపటి భవిష్యత్తు కనుక ఐదు నుంచి పది సంవత్సరాల పిల్లల వైఖరిని పూర్తిగా మార్చి వారిని సన్మార్గంలో నడిపించటమే ఈ సనాతన స్కూల్ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.నవీన్ కుమార్,హిందూజా,డి.హేమ కుమార తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల శ్రేయస్సుకి అంకితభావంతో పనిచేస్తున్నాం

- ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి స్పష్టం

- బస్టాండ్ ఆవరణంలో ఘనంగా మే డే వేడుకలు



మదనపల్లె (ప్రజా సీమ) : ఆర్టీసీ కార్మికుల శ్రేయస్సు కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీను) స్పష్టం చేశారు.శుక్రవారం మదనపల్లి బస్టాండ్ ఆవరణంలో మదనపల్లి 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి హాజరై ఎర్రజెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు బాగుంటేనే సంస్థల బాగుంటాయన్నారు.ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డిలు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని కొనియాడారు.కార్మికులకు ఏవైనా ఇబ్బందులు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.అదేవిధంగా కార్మికులందరికీ మే డే శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.వి కుమార్,అన్నమయ్య జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ చైర్మన్ పి.వి.బయ్యారెడ్డి,జిల్లా కార్యదర్శి బి.సాంబశివారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు జి.మధుసూదన్,పి.శారద,మదనపల్లి 1,2 ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు కె.శివయ్య,కె.ఈశ్వరప్ప, నరసింహులు,ప్రచార కార్యదర్శి బి.ఎన్ స్వామి,సిప బాబు 1,2 డిపోల ఈయు నాయకులు,కమిటీ సభ్యులు,ముఖ్య నాయకులు,మహిళా సభ్యులు,గ్యారేజ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పుల్లంపేట మండల పరిధిలోగల గ్రామ ప్రజలకు ,వ్యాపార సంస్థల యజమానులకు శుభవార్త



పుల్లంపేట ప్రజాసీమ న్యూస్: : పుల్లంపేట మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలు 2026 – 27 ఆర్థిక సంవత్సరం పన్ను చెల్లింపుదారులు మే ఒకటవ తేదీ నుండి మే 31 వ తేదీ లోపు పన్ను చెల్లించినచో పన్నులో ఐదు శాతం రాయితీ పంచాయతీరాజ్ శాఖ కల్పించింది. ఇప్పటికే ఇంటి పన్ను డిమాండ్ నోటీసులు కూడా యజమానుదారుల ఫోన్ నెంబర్ కు పంపడమైనది స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా పన్ను చెల్లించి ఐదు శాతం రాయితీ పొందాలని మే 31 తర్వాత ఈ అవకాశం ఉండదని పుల్లంపేట డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జ.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేశారు. స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా పన్ను చెల్లించలేని వాళ్లు సంబంధిత పంచాయతీ కార్యదర్శుల ను (పంచాయతీ అభివృద్ధి అధికారుల ను) సంప్రదించాలని తెలియజేయడమైనది. మే ఒకటో తారీకు నుండి మే 31 వ తారీకు వరకు పరిమిత కాలం మాత్రమే గల ఈ అవకాశాన్ని మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

# ఒంటిమిట్టలో నూతన సిఐ వెంకటేశ్వర్లును కలిసిన ప్రజాప్రతినిధులు



ఒంటి మిట్ట (ప్రజా సీమ) ఒంటిమిట్ట సర్కిల్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ వెంకటేశ్వర్లును స్థానిక ప్రజాప్రతి నిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి, ఎంపీపీ ప్రతినిధి సాలబాద్ బుజ్జి, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, మండపం పల్లె ఎంపిటిసి భాష తదితరులు సిఐను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మండల పరిధిలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలు, ముఖ్యంగా శాంతిభద్రతల పరిరక్షణ, యువతలో అవగాహన, గ్రామీణ ప్రాంతాల్లో రాత్రివేళల్లో భద్రతా చర్యలు వంటి అంశాలను ఈ సందర్భంగా సిఐ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించేందుకు పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఒంటిమిట్ట మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పారదర్శకంగా విధులు నిర్వర్తిస్తామని పేర్కొన్నారు. సమస్యలు ఏవైనా ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# కమ్మపాలెం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**- అవ్వ తాత మొఖంలో చిరునవ్వు**

**- సిద్ధవటం సింగల్ విండో చైర్మన్ దశరథ రామానాయుడు**





సిద్ధవటం ( ప్రజా సీమ ) :సిద్ధవటం మండలం జంగాలపల్లె గ్రామపంచాయతీ కమ్మ పాలెం గ్రామంలో శుక్రవారం ఉదయం తెల్లవారకముందే పేదలకు ఎన్టీఆర్ వితంతు వికలాంగులు పింఛన్ భరోసా కార్యక్రమంలో సిద్ధవటం సింగల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారు దేశంలో ఎక్కడ లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే వికలాంగులకు 6000, డయాలసిస్ పేషెంట్లకు 10000, వితంతువులకు 4000 పంచడం గర్వించదగ్గ విషయమని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు దూసుకెళు తుందని రాష్ట్ర రాజధాని అమరావతి ఎంతో డెవలప్మెంట్ జరుగుతుందని వారన్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోసం అహర్నిశలు పెట్టుబడుల కోసం చంద్రబాబు నాయుడు గారు , నారా లోకేష్ గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డెవలప్ కావాలని అహర్నిశలు కష్టపడుతున్నారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


# ఆటో డ్రైవర్ కూతురికి 10వ తరగతి విద్యార్థి అశ్వితను సన్మానించిన రజక సంఘం

కందుకూరు, మే 1,,,, కందుకూరు : మండలంలోని పలుకూరు గ్రామానికి చెందిన ఓ పేదింటి ఆటో డ్రైవర్ కూతురు అశ్విని ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాన్ని సాధించింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ, ఎటువంటి ప్రత్యేక శిక్షణ లేకుండా ప్రథమ స్థానం సాధించడం పలువురిని ఆకర్షించింది. జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థికి దాతలు అందించే ప్రోత్సాహక నగదుబహుమతి రూ.50వేల రూపాయలకు ఈమె ఎంపికయింది.

# కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**- ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం - టిడిపి రాష్ట్ర కార్యదర్శి,ఎస్ మోహన్ రెడ్డి**





సిద్ధవటం (ప్రజా సిమ) : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శనివారం మోహన్ రెడ్డి తెలిపారు సిద్ధవటం మండలంలోని,జ్యోతి గ్రామం, వంతాటి పల్లె, భాకరాపేట, మాధవరం, గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఒక వరము లాంటిదని దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు 4,000/6,000/ 10,000 అందించడం ఒక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉన్నదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే సాధ్యమని ఇది కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ఆయన అన్నారు గత ప్రభుత్వం మాటలకే పరిమితం అయిందని ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని ఆయన అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి వైపు దూసుకెళ్తుందని అటు కేంద్రము ఇటు రాష్ట్రం సహాయ సహకారాలతో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**- మున్సిపల్ పార్టీ శ్రేణులతో పార్టీ బలోపేతంపై సమీక్ష సమావేశం**





రాజంపేట (ప్రజా సీమ) : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చిరకాలం నిలుస్తాయని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు పార్టీ బలోపేతం , భవిష్యత్ కార్యాచరణపై మున్సిపల్ పార్టీ నేతలతో చమర్తి జగన్ మోహన్ రాజు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గత వైకాపా ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అదేవిధంగా కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు చమర్తి దిశా నిర్దేశం చేశారు. పార్టీ నిర్దేశించిన తప్పనిసరిగా నిర్వర్తించాలని,పార్టీ శ్రేణులంతా సమన్వయంతో కలిసి పని చేయాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల వారీగా సమస్యలపై చర్చించి, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై పార్టీ శ్రేణులతో జగన్ మోహన్ రాజు చర్చించారు. ప్రతి కార్యకర్త పై టిడిపి ఆప్ ను ఇన్స్టాల్ చేసుకుని ప్రతి కార్యక్రమాన్ని పై టిడిపి ఆప్ నందు అప్లోడ్ చేయాలని పార్టీ శ్రేణులకు చమర్తి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన పలువురు పార్టీ ముఖ్య నాయకులు, వార్డు అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు తదితరులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులు,వ్యాపారులకు అనువుగా టమాటో మార్కెట్ యార్డ్ ఏర్పాటు

**- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం**

**- మార్కెట్ కమిటీ సెక్రటరీ,పాలకవర్గంతో కలిసి స్థల పరిశీలన**



మదనపల్లె (ప్రజా సీమ) : ఆసియాలోనే అతిపెద్ద టమోటో మార్కెట్ మదనపల్లి టమోటో మార్కెట్ యార్డ్ నిర్వహణ,ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో జిల్లా అధికారులతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా తీసుకెళ్లి మార్కెట్ యార్డును వేరే ప్రాంతానికి తరలించేందుకు ఒప్పించడం జరిగింది.ఈ నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే మార్కెట్ కమిటీ పాలకవర్గం,మార్కెట్ యార్డ్ అధికారులను వెంట తీసుకొని వెంకటప్పకోట సచివాలయ సమీపంలోని ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు.వెంటనే సర్వే చేసి 40 ఎకరాల నుంచి 50 ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని సేకరించి ఉన్నతాధికారుల అనుమతులకు పంపాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా మండల సర్వే సుబ్రహ్మణ్యంకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నీరుగట్టువారిపల్లిలో ఉన్న టమోటో మార్కెట్ యార్డ్ వలన ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వెంటాడుతోందన్నారు.స్థలం సరిపోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,రైతుల సౌకర్యార్థం 40 ఎకరాలు స్థలాన్ని సేకరించి మార్కెట్ యార్డును ఇక్కడికి తరలించడం జరుగుతుందన్నారు.స్థల పరిశీలన అనంతరం ఉన్నతాధికారుల అనుమతుల కోసం పంపించి త్వరగా కొత్త మార్కెట్ యార్డ్ పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగార్జున బాబు,పనికర్ రెడ్డి,ఎస్.ఆర్ షంషేర్,నాదెళ్ల శివప్రసాద్,బాబు నాయుడు,రామిశెట్టి కృష్ణ (కమలామరి),మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆంజనేయులు,డైరెక్టర్లు నరసింహులు చల్లా,శ్యామలమ్మ,శంకర నాయుడు,మున్నా,డ్యాన్స్ రెడ్డి,తెలుగుదేశం నేతలు ముసలికుంట నాగయ్య,జయరాం యాదవ్,సెక్రటరీ జగదీష్,మార్కెట్ కమిటీ సెక్రటరీ పాల్గొన్నారు.

# రానున్న ఐదు రోజులు ఎండల తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి


**- ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావద్దు**

గుంటూరు, మే 1 : రానున్న ఐదు రోజుల పాటు జిల్లాలో ఎండల తీవ్రత అధికంగా ఉండనుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ రానున్న ఐదు రోజులలో వేసవి తీవ్రత (హీట్ ఇండెక్స్) అధికంగా ఉంటుందని సూచించింది అన్నారు. 41డిగ్రీ సెల్సియస్ నుండి 54డిగ్రీ సెల్సియస్ వరకు ఎండ వేడిమి ఉండవచ్చని తెలియజేసిందన్నారు. గుంటూరు తూర్పు, మేడికొండూరు, కొల్లిపర, మంగళగిరి, పొన్నూరు ఫిరంగిపురం, చేబ్రోలు, పెదనందిపాడు, తాడేపల్లి, తాడికొండ, గుంటూరు పశ్చిమం, పెదకాకాని, కాకుమాను,హౌహౌతెనాలి, వట్టిచెరుకూరు, తుళ్ళూరు, దుగ్గిరాల, ప్రత్తిపాడు మండలాలు ఈ ప్రభావానికి లోన అయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

# అనుమతి ఉందా, లేదా?

**- ముదురుతున్న అన్నమాచార్య లా కాలేజీ వివాదం - జీఓలు, లేఖలతో గందరగోళం సృష్టిస్తున్న బాధ్యులు**

**- బర్త్ సర్టిఫికెట్ అడిగితే... -మ్యారేజ్ సర్టిఫికెట్లు చూపిస్తున్నారంటున్న పరిశీలకులు -తప్పుడు పద్ధతుల్లో పీజీఆర్ఎస్ ఫిర్యాదు మూసివేత - రీ ఓపెన్ చేయాలంటున్న ఫిర్యాదుదారుడు - విచారణ చేస్తున్న పీజీఆర్ఎస్ అధికారులు**



E-mail : bciinfo21@gmail.com
Website : www.barcouncilofindia.org
Tel. :(91) 011-4922 5000
Fax :(91) 011-4922 5011

भारतीय विधिज्ञ परिषद्
BAR COUNCIL OF INDIA
(Statutory Body Constituted under the Advocates Act, 1961)
21, Rouse Avenue Institutional Area, Near Bal Bhawan, New Delhi - 110002

BCI:D 3949: 2025 (LE) 17.10.2025

The Secretary,
Andhra Pradesh State Bar Council of Higher Education,
3rd, 4th, 5th Floors, Neeladri Towers,
Sri Ram Nagar, 6th Battalion Road,
Atmakur (V), Mangalagiri (M),
Guntur-522503, Andhra Pradesh.
chairman@apsche.org

Sub: List of BCI approved Centres of Legal Education in the State of Andhra Pradesh, which are imparting 3-year LL.B. degree course AND 5-year LL.B. integrated course.

Ref: Your letter No. APSCHE-CETs-List of Approval Colleges list/BCI/2025 dated 30.06.2025.

Sir/Ma'am,

With reference to your aforesaid letter, I am attaching herewith a list of BCI approved Centres of Legal Education for the academic year 2025-2026 in the State of Andhra Pradesh, which are imparting 3-year LL.B. degree course AND 5-year LL.B. integrated course. Please find the same; the list is according to your requirements.

Yours sincerely,

Nalin Raj Chaturvedi
Additional Secretary

Encl. : As above.

లేదా అనేది న్యాయ విద్యలో ఒక మౌలికమైన ప్రశ్న. కడప జిల్లాలోని అన్నమాచార్య యూనివర్సిటీ నిర్వహిస్తున్న లా కాలేజీ ఈ అనుమతి లేకుండానే నడుస్తోందని పీజీఆర్ఎస్ లో నమోదైన ఓ ఫిర్యాదు ఇప్పుడు పీజీఆర్ఎస్ వ్యవస్థకే అపకీర్తి తెచ్చిపెట్టేలా ఉంది. ఎందుకంటే ఫిర్యాదుదారుడిని విచారించకుండానే దాన్ని ముగించేశారు. అనధికారిక లా కాలేజీకి కొమ్ముగాస్తున్న అధికార యంత్రాంగం పీజీఆర్ఎస్ ఫిర్యాదుపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు తప్పు మీద తప్పు చేస్తూనే పోతోంది. సూటిగా సమాధానం ఇవ్వాల్సిన సమయంలో, సంబంధం లేని పత్రాలు, గందరగోళపూరిత లేఖలు, పరస్పరం బాధ్యతలు తప్పించుకునే ప్రకటనలతో ఒక విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తున్నాయి. ఈ వ్యవహారం "బర్త్ సర్టిఫికెట్ అడిగితే మ్యారేజ్ సర్టిఫికెట్ చూపిస్తున్నట్లు"గా ఉందని పరిశీలకులు ఎద్దేవా చేస్తున్నారు.

**సంతకమూ, సంబంధమూ లేని ఉత్తర్వు**

ఈ వివాదంలో ప్రధానంగా ప్రస్తావనకు వస్తున్నది ప్రభుత్వం జారీ చేసిన ఫీజు ఫిక్సేషన్ ఉత్తర్వు. ఆ ఉత్తర్వులో యూనివర్సిటీ 2025-26 విద్యా సంవత్సరం నుంచే న్యాయ కోర్సును ప్రారంభించిందని పేర్కొనబడింది. కానీ ఆ కోర్సుకు అత్యంత కీలకమైన బార్ కౌన్సిల్ అనుమతి గురించి ఎక్కడా ప్రస్తావన లేకపోవడం అనుమానాలకు దారి తీస్తోంది. ఫీజు నిర్ణయించడం అనేది ఒక కోర్సు నడుస్తున్నదనే ఊహపై తీసుకునే పరిపాలనా చర్య మాత్రమే గానీ, అది ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ కోర్సుకు చట్టబద్ధమైన అనుమతిగా పరిగణించబడదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయినప్పటికీ, ఈ జీఓను చూపిస్తూ "అన్నీ సక్రమంగానే ఉన్నాయి" అనే వాదన ముందుకు రావడం, అసలు ప్రశ్నను పక్కదారి పట్టించే ప్రయత్నంగా కనిపిస్తోంది. ఇక్కడితో కథ ముగియలేదు. బార్ కౌన్సిల్ పేరుతో పంపిన ఒక లేఖను ఆధారంగా చూపిస్తూ అనుమతి ఉన్నట్టుగా వాదించడం మరో కీలక మలుపు. అయితే ఆ లేఖలో కనిపిస్తున్న లోపాలు కొత్త సందేహాలకు తావిస్తున్నాయి. " బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా " అన్న అసలు నియంత్రణ సంస్థ పేరు ఉండాల్సిన చోట " ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బార్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ " వంటి పదప్రయోగాలు కనిపించడం, అధికారిక అనుమతి పత్రానికి అవసరమైన స్పష్టత లేకపోవడం చూస్తే అది కేవలం ఒక తప్పుడు సమాచార లేఖ మాత్రమేనా లేక నిజమైన ఆమోద ఉత్తర్వా అన్న ప్రశ్నను తెరపైకి తెస్తోంది. చట్టపరంగా లా కోర్సులకు అనుమతి ఇవ్వగల అధికారం దేశవ్యాప్తంగా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకే ఉన్న నేపథ్యంలో ఈ విధమైన పదజాలం మరియు అస్పష్టత మరింత అనుమానాలను రేకెత్తిస్తోంది.

**అనుమతి చూడటం మా పని కాదు**

ఇదిలా ఉండగా, కౌన్సిలింగ్ ప్రక్రియలో చోటుచేసుకున్న పరిణామాలు మరో కోణాన్ని బయటపెడుతున్నాయి. అన్నమాచార్య యూనివర్సిటీ నిర్వహిస్తున్న లా కాలేజీకి బార్ కౌన్సిల్ అనుమతి లేకపోయినా, ఆ కాలేజీకి సీట్లు ఎలా కేటాయించారనే ప్రశ్నపై పద్మావతి మహిళా యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌ను వివరణ కోరగా, "అది మా పని కాదు" అనే సమాధానం వెలువడింది. ఉన్నత విద్యామండలి ఇచ్చిన జాబితాను అనుసరించి తాము కేవలం లాసెట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని, ఆ కాలేజీకి అనుమతి ఉందా లేదా అన్నది తమ పరిధిలోకి రాదని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రకటనతో బాధ్యత ఎవరి మీద ఉందన్న ప్రశ్న మరింత క్లిష్టమైంది. ఒక సంస్థ జాబితా ఇస్తుంది, మరో సంస్థ కౌన్సిలింగ్ నిర్వహిస్తుంది, కానీ అనుమతుల ధృవీకరణ విషయంలో ఎవరూ బాధ్యత తీసుకోని పరిస్థితి వెలుగులోకి వస్తోంది.

**జీవో ప్రామాణికతపైనే ప్రశ్నలు**

ఇక ఫీజు ఫిక్సేషన్ జీఓలో కనిపిస్తున్న ఇతర అంశాలు కూడా ఈ వివాదానికి మరింత బలం ఇస్తున్నాయి. యూనివర్సిటీ సమర్పించిన వివరాలను పరిశీలించామని చెప్పినా, ఆ పరిశీలన ఎలా జరిగింది అన్నదానిపై స్పష్టత లేకపోవడం, "మినిమమ్ ఫీజు" అనే పదప్రయోగంతో వాస్తవానికి అదనపు వసూళ్లకు అవకాశం ఉండడం, ముఖ్యంగా ఆ ఉత్తర్వులో స్పష్టమైన సంతకం కనిపించకపోవడం మొత్తం కలిపి ఈ జీఓ ప్రామాణికతపైనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ అంశాలన్నింటినీ కలిపి చూస్తే, అనుమతి ఉందా లేదా అన్న ప్రాథమిక ప్రశ్నకు నేరుగా సమాధానం ఇవ్వకుండా, చుట్టూ తిరిగే ప్రయత్నం జరుగుతోందనే అభిప్రాయం బలపడుతోంది. ఈ నేపథ్యంలో సమాచార హక్కు చట్టం కింద ఇప్పటికే కీలక ప్రశ్నలు లేవనెత్తబడుతున్నాయి. అసలు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతి ఉందా, ఉంటే ఆమోద ఉత్తర్వు ఎక్కడ ఉంది.ఫీజునిర్ణయానికి ముందు ఎలాంటి ధృవీకరణ జరిగింది, బార్ కౌన్సిల్ పేరుతో ఉన్న లేఖ అసలు స్వరూపం ఏమిటి? ఇవి బయటకు వస్తేనే ఈ వివాదానికి తెరపడుతుంది. అప్పటివరకూ జీఓలు, లేఖలు, బాధ్యతల బంతి మధ్య అసలు నిజం ఎక్కడ దాగి ఉందన్న ప్రశ్న మరింత గట్టిగా వినిపిస్తూనే ఉంటుంది.

## శ్రీవారి భక్త సేవ సమితి ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణం





రాజంపేట (ప్రజా సీమ) :శ్రీవారి భక్త సేవా సమితి ఆధ్వర్యంలో వైశాఖ పౌర్ణమి సందర్భంగా రాజంపేట మండలం రామ్ నగర్ లోని స్థానిక వేణుగోపాల స్వామి దేవాలయంలో నిర్వహించిన "సామూహిక ఏకాదశ (11 సార్లు) విష్ణు సహస్రనామ పారాయణ" పుణ్య కార్యక్రమములో ప్రముఖ న్యాయవాది, ఆం.ప్ర. న్యాయవృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తోట శ్రీనివాస ధీరజ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ధీరజ్ మాట్లాడుతూ, ఇటువంటి ధార్మిక కార్యక్రమాలు చేస్తున్న శ్రీవారి భక్త సేవా సమితి అధ్యక్షులు రఘునాథ్ ని మరియు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్న మహిళా మూర్తులని అభినందించి, ఇటువంటి ధార్మిక కార్యక్రమాలలో భాగస్వామ్యం తనకు కలిగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం హాజరైన భక్తాదులకు అన్న ప్రసాద కార్యక్రమం జరిగింది.

## మహిళల భద్రత మనందరి బాధ్యత

**- న్యాయవాది తోట శ్రీనివాస్ ధీరజ్**





రాజంపేట (ప్రజా సీమ) : రాజంపేట సబ్ డివిజన్ ఆఫ్ పోలీస్ వారి ఆధ్వర్యంలో, కమ్యూనిటీ పోలీసింగ్, మహిళా మరియు పిల్లల సంరక్షణ అవేర్నెస్ కార్యక్రమం నేడు స్థానిక అన్నమాచార్య యూనివర్సిటీ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట ఏఎస్పి మనోజ్ హెగ్డే , మన్నూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ లింగప్ప , ప్రముఖ న్యాయవాది, ఆం.ప్ర. న్యాయ వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తోట శ్రీనివాస్ ధీరజ్ , మహిళా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీనివాసులు , ప్రిన్సిపాల్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలకు మహిళలకి సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ల గురించి, పోలీస్ డిపార్ట్మెంట్, మహిళల మరియు పిల్లల సంరక్షణ కొరకు చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించి, విద్యార్థినిలందరి చేత వారి యొక్క మొబైల్ ఫోన్లలో "శక్తి యాప్ ని" డౌన్లోడ్ చేయించి, శక్తి యాప్ యొక్క ఆవశ్యకతను మరియు ఉపయోగించే విధానం గురించి వివరించడం జరిగింది.

## వడదెబ్బకు ఒకరు బలి



రాజంపేట(ప్రజా సీమ) : ఎండలు ముదిరే కొద్ది వడదెబ్బ సమస్యలు ఎక్కువవుతున్నాయి. రాజంపేట రూరల్ పరిధిలోని చెర్లోపల్లి కు చెందిన పొన్నపల్లి నరసింహులు(53) అనే వ్యక్తి గురువారం వడదెబ్బతో కుప్పకూలి చనిపోయాడు. ఇతను పుల్లైసులు విక్రయించుకుని జీవనం సాగించేవాడు. అదే విధంగా గురువారం పుల్లైసు తీసుకుని రాజంపేట నుంచి పెనమలూరు మండలం చక్రం పేటకు విక్రయించుకుంటూ వెళ్లాడు. అక్కడ మధ్యాహ్నం ఉన్నట్లుండి కుప్పకూలి కూలిపోయాడు. అతడిని ఆసుపత్రికి తరలించడానికి స్థానికులు ప్రయత్నించారు. కానీ అప్పటికే మృతి చెందినట్లు గమనించారు. నరసింహులు మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి శుక్రవారం పోస్టుమార్టం నిర్వహించారు. నరసింహులుకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, భార్య ఉన్నారు. అంత ముందుగా రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథరెడ్డి, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పా ఎల్లారెడ్డిలు నరసింహులు మృతదేహం వద్ద నివాళులర్పించి వారి బంధువులకు సంతాపం తెలియజేశారు. ప్రభుత్వపరంగా ఆయన కుటుంబానికి సహాయం అందేలా చూడాలని ఎమ్మెల్యే ప్రభుత్వ డాక్టర్ అనిల్ కు సూచించారు.

## వైభవంగా వల్లాల విశ్వనాథరాజు గృహప్రవేశ మహోత్సవం

**- హాజరైన డాక్టర్ ఎన్.సేతు,మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి**



మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు వల్లాల విశ్వనాథరాజు టీచర్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన గృహప్రవేశ మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ గృహప్రవేశకార్యక్రమానికి విజయ భారతి విద్యా సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు,కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి,మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు,మిలిటరీ శివారెడ్డి తదితరులు హాజరయ్యారు.ముందుగా అతిథులకు విశ్వనాథరాజు కుటుంబ సభ్యులు అపూర్వ స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.సేతు,పసుపులేటి చలపతిలు మాట్లాడుతూ విశ్వనాథరాజు పాత్రికేయుడిగా అందరికీ సుపరిచితుడన్నారు.వారు నిర్మించిన నూతన గృహం అద్భుతంగా ఉందన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక



# మహిళలకు రక్షణ కవచం - 'శక్తి' యాప్







రాజంపేట(ప్రజా సీమ) :జిల్లా పోలీస్ యంత్రాంగం మహిళలు, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు, కళాశాలల్లో 'శక్తి' యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాజంపేట ఏఎస్పి మనోజ్ హెగ్డే , మన్నూరు సీఐ లింగప్ప , మాట్లాడుతూ . ఈ యాప్ యొక్క ప్రాముఖ్యత మరియు దానిని ఎలా ఉపయోగించాలనే దానిపై రాజంపేట రూరల్ పరిధిలోని బోయనపల్లి లో ఉన్న అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల లో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 'శక్తి' యాప్ డౌన్ లోడ్ చేసే విధానం గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించి మొబైల్ ఫోన్లలో డౌన్ లోడ్ చేయించారు. శక్తి' యాప్ ఎలా ఉపయోగించాలి? ఏదైనా అపాయం లేదా అనుకోని ఘటన జరిగి ప్రమాదంలో ఉన్నపుడు 'శక్తి' యాప్ ద్వారా తక్షణ సాయం పొందవచ్చున్నారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ కు కాల్ చేసిన కేవలం 5 నుండి 8 నిమిషాల్లో మీ చెంతకు పోలీసులు చేరుకొని సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారన్నారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను . 100/ 112 (అత్యవసర సహాయం) చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ) గృహ హింస 181 మహిళ వేధింపులు 1091 సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930 సైబర్ నెంబర్లను గుర్తు చేశారు ప్రతి మహిళ, బాలిక తమ భద్రత కోసం ప్రభుత్వ కల్పించిన చట్టాలను తెలుసుకోవడం ఎంత ముఖ్యమో వివరించి, వారిని చైతన్యవంతులను చేశారు. కళాశాల విద్యార్థినులు కార్యక్రమం లో ఉత్సాహం గా పాల్గొని 'శక్తి' యాప్ పనితీరు పై పోలీస్ సిబ్బంది వివరిస్తున్న క్రమంలో చాలా ఆసక్తి కనబరిచారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి మనోజ్ హెగ్డే , మన్నూరు సీఐ లింగప్ప , మహిళా ఎస్సై శ్రీనివాసులు, ఏ ఐ టి ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ , సుప్రజ అడ్వకేట్ , దర్శిని అడ్వకేట్గారు , ధీరజ్ అడ్వకేట్ , ఏఐటిఎస్ కాలేజీ పి ఆర్ ఓ కిషోర్ , విమెన్ సెల్ కన్వీనర్ మౌనిశ్వరి , కళాశాల విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకం కింద ప్రకటించిన పథకాలను అమలు చేస్తూ పేదరికం లేని సమాజమే లక్ష్యం









ఒంగోలు, (ప్రజా సీమ) : సూపర్ సిక్స్ పథకం కింద ప్రకటించిన పథకాలను అమలు చేస్తూ పేదరికం లేని సమాజమే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం ఉదయంమంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి, ప్రకాశం జిల్లా, కొండపి నియోజక వర్గం పొన్నలూరు మండలం,చెరుకూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి పండుగ వాతావర ణంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎన్నికల మ్యానిఫెస్టులో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో ప్రతి నెలా ఖచ్చితంగా పేదల సేవలో ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల ను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఇంతకు ముందు 3వేల రూపాయలు ఉన్న పెన్షన్‌ని 4వేల రూపాయలకు పెంచడంతో పాటు విభిన్న ప్రతిభా వంతులకు 3 వేల నుండి 6 వేల రూపాయలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి 5 వేల నుండి 10 వేల రూపాయలకు, పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతూ మంచం మీద నుండి లేవలేని పరిస్థితిలో ఉన్నవారికి 5 వేల నుండి 15 వేల రూపాయలకు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ పథకం కింద ప్రకటించిన పథకాలను అమలు చేస్తూ పేదరికం లేని సమాజమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఎన్నికల హామీలో బాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీపం-2 పథకం క్రింద సంవత్స రానికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తుందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సంవత్సరానికి 20 వేల రూపాయలను అందిస్తున్నామన్నారు. ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అబివృద్ధి,సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వం ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ హిమ వంశి, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్లు నగదు పంపిణీ

ఒంగోలు, మే 1 : పాత సింగరాయ కొండ పంచాయితీలోని నరసింహ నగర్లో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్లు నగదు పంపిణీ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉప అధ్యక్షులు నూకసాని బాలాజీ గారితో పాల్గొన్న ప్రకాశం జిల్లా టిడిపి న్యాయ విభాగం అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసుల నాయుడు గారు,సింగరాయకొండ తెలుగుదేశం మండల పార్టీ ప్రెసిడెంట్ వించాల బ్రహ్మయ్య,తెలుగుదేశం పార్టీ నాయకులు గాలి హరిబాబు,న్యాయవాది మోరుబోయిన వంశీ కృష్ణ మరియు పంచాయతీ సిబంది పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా నూతన జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు



ఒంగోలు, మే 1 : ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్ శుక్రవారం జిల్లా నూతన జడ్జి శ్రీ ఏ. సత్యనంద్ గారిని జిల్లా కోర్ట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా న్యాయశాఖ, పోలీసు శాఖల సమన్వయంతో పనిచేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా కృషి చేయడంపై ఇరువురు చర్చించారు. న్యాయ మరియు పోలీసు శాఖల పరస్పర సమన్వయం మరింత మెరుగుపడేలా చేస్తూ, నేరస్తులకు త్వరితగతిన శిక్ష పడేలా, బాధితులకు న్యాయం అందేలా పోలీసు శాఖ తరపున కృషి చేస్తామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

# గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**- పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత**
**- గ్రామాల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ**
**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**





ప్రకాశం / కొండపి,(ప్రజా సీమ) వే 1 : గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపుకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధుల ద్వారా అందించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర రిక్షాలు, చెత్త సేకరణ డబ్బాలు కొండపి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డా.స్వామి మాట్లాడుతూ.. గ్రామాల్లో నూరు శాతం చెత్త సేకరణ జరగాలన్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్ లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి. చెత్తపై పన్ను వేసి జగన్ ప్రజలను వేధిస్తే సీఎం చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి 20 నెలల పాలలలోనే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. గ్రామాల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# తృప్తి క్యాంటీన్‌లో పరిశుభ్రతపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**- నాణ్యమైన, ఆరోగ్యకర ఆహారం అందించాలని నిర్వాహకులకు ఆదేశాలు- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



నంద్యాల, (ప్రజా సీమ) మే 1 :తృప్తి క్యాంటీన్‌లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ, వినియోగదారులకు అందించే ప్రతి ఆహార పదార్థం నాణ్యతతో ఉండేలా మరియు ఆరోగ్యానికి హానికరం కాని విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి క్యాంటీన్ నిర్వాహకులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తృప్తి క్యాంటీన్‌ను సందర్శించిన ఆమె, అక్కడి పరిశుభ్రత మరియు నిర్వహణ విధానాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు క్యాంటీన్ పరిసరాలను పరిశీలించి, వంటగది, భోజనశాల, నిల్వ గదుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆహార పదార్థాల తయారీ విధానం, వాడుతున్న ముడి సరుకుల నాణ్యత, నిల్వ విధానం వంటి అంశాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. తృప్తి క్యాంటీన్‌లో పరిశుభ్రతను ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకుండా కచ్చితంగా పాటించాలని, వినియోగదారులకు అందించే ప్రతి ఆహార పదార్థం నాణ్యతతో, ఆరోగ్యానికి హానికరం కాని విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, వంటశాలలో పని చేసే సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం, శుభ్రమైన నీటి వినియోగం, సరైన నిల్వ విధానాలు అనుసరించడం వంటి అంశాల్లో నిర్లక్ష్యం లేకుండా ఉండాలని సూచించారు.

# ఆరోగ్యం



## తాటికల్లుతో వచ్చే లాభాలు తెలిస్తే తాగకుండా ఉండలేరు..

# కల్లు-నీరా మధ్య తేడా ఇదే

**మనదేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్లు గురించి తెలియని వారుండరు. తాటికల్లుని దివ్య ఔషధంగా భావిస్తారు. మన తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణలో దావత్ లలో ఖచ్చితంగా కల్లు ఉంటది. కోటీశ్వరుల ఇంట్లో ఫంక్షన్ అయినా కల్లు ఖచ్చితంగా ఉండితీరాల్సిందే. పిల్లలు, పెద్దలు, మహిళలు అన్ని వయస్సుల వారు కల్లుని తాగుతారు. ఇది తెలంగాణ కల్చర్ అని వాళ్లు చెబుతుంటారు. హైదరాబాద్ లో కూడా కల్లు అమ్మే దుకాణాల ఏర్పాటుకి కూడా ప్రభుత్వం అనుమతిచ్చిన విషయం తెలిసిందే.**

**తాటి చెట్లు, ఈత చెట్లు, కొబ్బరి చెట్లు, ఖర్జూర చెట్లు, జీలగ చెట్లు నుంచి గీతకార్మికులు కల్లు తీస్తారు. చాలా మంది ఇప్పటికీ తాటి కల్లు తాగుతూ ఉంటారు. వివిధ అనారోగ్య సమస్యలను తగ్గించడానికి కూడా ఈ కల్లు తాగుతారు. తాటి కల్లు తాగడం వల్ల ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని నిపుణులు చెబుతుంటారు. అయితే వాస్తవానికి అసలు తాటి కల్లు తాగితే ఏం ప్రయోజనం ఉంటుందో ఇక్కడ చూడండి.**

తాటికల్లుతో ఈ ప్రయోజనాలు తాటికల్లులో విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అందుకే పూర్వీకులు తాటిచెట్టుని కల్పవృక్షంగా చెప్పేవారు. ప్రతి ఆరోగ్య సమస్యకి కల్లు ద్వారానే పరిష్కారం వెతుక్కునేవారు. తాటికల్లులో విటమిన్ B,విటమిన్ C,ఐరన్,ప్రొటీన్లు పుష్కలంగా ఉ ంటాయి. ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తాటికల్లు శరీర వేడిని కూడా తగ్గించే గుణాన్ని కలిగి ఉంటుంది. శరీరాన్ని హైడ్రేట్ చేస్తూ దాహం తీర్చడంలో తాటికల్లు సహాయపడుతుంది. తాటికల్లుని కొంతమంది హెల్త్ టానిక్ లా వాడతారు..ఎందుకంటే ఇది శరీరానికి తేలికపాటి ఎనర్జీని ఇస్తుంది. కల్లు ఆరోగ్యానికి మేలు చేస్తుందని ఎన్నో పరిశోధనల్లో తేలింది. అప్పుడే చెట్టు నుంచి తీసిన తాటికల్లు తాగితే అందులో ఉండే ఓ సూక్ష్మజీవి కడుపులో ఉన్న క్యాన్సర్ కారకాన్ని నాశనం చేస్తుందని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. చెట్టు నుంచి తీయగానే తాగితే ఈ ఫలితాలు అందుతాయి. డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు కారణం అయ్యే వైరస్ కు తాటికల్లు యాంటిబయాటిక్‌గా పనిచేస్తుంది. ముఖ్యంగా నగరాలు, పట్టణాలలో నివసించేవాళ్లు ప్రతిరోజు మసాల ఆహారాలు, జంక్ ఫుడ్స్ వంటివి తీసుకుంటారు. దీంతో ఉదర సమస్యలతో బాధపడుతారు. అలాంటి వారికి కల్లు ఒక దివ్య ఔషధంలా పనిచేస్తుంది. కల్లులో ఉండే గుణాలు కడుపుని క్లీన్ చేస్తాయి. కల్లు,నీరా మధ్య తేడా ఇదే చాలామంది కల్లు,నీరా రెండూ ఒకటే అనుకుంటున్నారు. కానీ నీరా, కల్లు మధ్య చాలా తేడా ఉంటుంది. కల్లులో ఆల్కహాల్ కంటెంట్ ఉంటుంది. నీరాలో ఆల్కహాల్ కంటెంట్ ఉ ండదు. తాటి చెట్లు, ఈత చెట్లు, కొబ్బరి చెట్లు, ఖర్జూర చెట్లు, జీలగ చెట్లు నుంచి నీరా సేకరిస్తారు. అయితే ఇలా సేకరించిన నీరాని సూర్యోదయం కంటే ముందే తాగాలి. ఎందుకంటే టెంపరేచర్ ఆరు డిగ్రీలు పెరిగితే నీరా పులిసిపోయి పులసి పోయి కల్లుగా మారుతుంది. చెట్ల నుంచి కల్లు కావాలంటే నీరాలో ఈస్ట్ అనే పదార్థం కలుపుతారు. ఆల్కహాల్ కంటెంట్ ఉండటం వల్ల కల్లు తాగడం వల్ల నిషా వస్తుంది. కానీ నీరా మాత్రం కొబ్బరి నీళ్లలా తియ్యగా ఉంటుంది. అందుకే ఉదయాన్నే నీరాని చెట్టు నుంచి తీసుకొని తాగడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతుంటారు.

# ఘాటైన మటన్ దాల్ ఘోస్ట్..

**ఆరోగ్యంతో పాటు రుచిలో ఏమాత్రం తీసిపోని రెసిపీల్లో మటన్ దాల్ ఘోస్ట్ కూడా ఒకటి. మసాలా దినుసులు, పప్పు కలిపి దీనిని తయారు చేస్తారు. ఇది ఎంతో రుచికరంగా ఉంటుంది. అలాగే దీనిని చలికాలంలో తినడం వల్ల సీజన్ వ్యాధులు కూడా రాకుండా ఉంటాయి. అలాగే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు, దగ్గు వంటి సమస్యలు కూడా వెంటనే దూరమైపోతాయి. అంతటి ప్రయోజనాలతో పాటు ఎంతో రుచికరంగా ఉండే ఈ మటన్ దాల్ ఘోస్ట్ ఎలా చేసుకోవాలి? దానికి పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.**



మటన్ దాల్ ఘోస్ట్ తయారీకి కావాల్సిన పదార్థాలు “2024 మోస్ట్ ఫేవరెట్ రెసిపి. బోన్‌లెస్ మటన్ కందిపప్పు కారం రుచికి సరిపడా ఉప్పు పసుపు పచ్చిమిర్చి నూనె ఉల్లిపాయలు అల్లం వెల్లుల్లి పేస్ట్ జీలకర్ర పొడి ధనియాల పొడి గరం మసాలా నిమ్మరసం కొత్తిమీర కరివేపాకు మటన్ దాల్ ఘోస్ట్ తయారీ విధానం ఈ మటన్ దాల్ ఘోస్ట్ తయారు చేయడం చాలా సులభం. ముందుగా ఒక కుక్కర్ తీసుకోవాలి. అందులో మనం తీసుకున్న బోన్‌లెస్ మటన్, పప్పు, కొద్దిగా నూనె, రుచికి సరిపడా ఉప్పు వేసుకొని 10 నుంచి 12 విజిల్స్ వచ్చే వరకు బాగా ఉడికించుకోవాలి. ఆ తరువాత ఆ మటన్, పప్పును పక్కన పెట్టేసి చల్లారేవరకు అలానే ఉంచుకోవాలి. ఇప్పుడు ఒక పాన్ తీసుకోవాలి. అందులో ఉల్లిపాయలు, పచ్చిమిర్చి వేసుకొని వాటి రంగు మారేంత వరకు వాటిని వేయించుకోవాలి. ఆ తరువాత అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసుకొని పచ్చి వాసన పోయే వరకు వేయించుకోవాలి. ఆ తరువాత అందులోనే కారం, పసుపు, ఉప్పు, జీలకర్ర పొడి, ధనియాల పొడి, గరం మసాలా వేసుకొని.. మనం ముందుగా వేసుకున్న ఆయిల్ పైకి తేలేంత వరకు బాగా వేయించుకోవాలి. అవి బాగా వేగిన తరువాత ముందుగా మనం ఉడికించి చల్లార్చుకున్న మటన్, పప్పును అందులో వేసుకోవాలి. ఇప్పుడు ఆ పప్పు, మటన్ మొత్తం మసాలాకు సరిగ్గా పట్టే విధంగా బాగా కలుపుకోవాలి. అనంతరం ఒక పది నిమిషాల పాటు బాగా ఉడికించుకోవాలి. ఆయిల్ పైకి తేలాక నిమ్మరసం, కొత్తిమీర వేసుకొని చల్లుకొని కిందకు దించుకుంటే మటన్ దాల్ ఘోస్ట్ సిద్ధమైనట్లే. దీనిని వేడి వేడి అన్నం, చపాతీతో తిన్నా ఎంతో రుచికరంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

# కేరళ స్టైల్ కొబ్బరి చట్నీ..



**ఇడ్లీ, దోశ అనగానే ప్రతి ఒక్కరికి ముందుగా గుర్తుకు వచ్చేది కొబ్బరి చట్నీ. దక్షిణ భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా, ఇడ్లీ, దోశలను తినేటప్పుడు ప్రతి ఒక్కరూ ఈ కొబ్బరి చట్నీని తింటూ ఉంటారు. అలాగే దీనిని చేసుకోవడం కూడా చాలా సులభం కాబట్టి ప్రతి ఒక్కరూ దీనిని చేసుకోవడానికి ఇష్టపడుతుంటారు. కొబ్బరి చట్నీ చేసే విధానం ఒక్కో ప్రాంతానికి ఒక్కోలా ఉంటుంది. ఉత్తర భారతదేశంలో, కొబ్బరి చట్నీ సాధారణంగా పెరుగుతో చేస్తారు. అదేవిధంగా, చట్నీ గ్రౌండింగ్ పద్ధతి ప్రాంతాలను బట్టి మారుతూ ఉ ంటుంది. ముఖ్యంగా కేరళలో ఈ కొబ్బరి చట్నీని చాలా సరికొత్తగా అత్యంత రుచికరంగా చేస్తుంటారు. అయితే కేరళ స్టైల్‌లో ఈ కొబ్బరి చట్నీ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.**

కేరళ స్టైల్ కొబ్బరి చట్నీ తయారు చేయడానికి కావాల్సిన పదార్థాలు – కొబ్బరి నూనె – 2 స్పూన్లు – ఉల్లిపాయలు – అరకప్పు – వెల్లుల్లి – 5 – కొన్ని లవంగాలు – కారం – కొబ్బరి తురుము – 1 కప్పు – అల్లం – రుచికి సరిపడా ఉప్పు మసాలా కోసం – కొబ్బరినూనె – 1 చెంచా – ఆవాలు – 1 చెంచా – ఉలుందం పప్పు – 1 చెంచా – ఒకటి తరిగిన ఉల్లిపాయలు – గుప్పెడు కరివేపాకులు – 2 మిరపకాయలు – కావాల్సినంత నీరు కేరళ స్టైల్ కొబ్బరి చట్నీ తయారీ విధానం కేరళ స్టైల్‌లో కొబ్బరి చట్నీ చేసుకోవడానికి ముందుగా ఒక బాణలిలో కొబ్బరి నూనె పోసి వేడి చేయాలి. ఆ తరువాత పాన్‌లో స్ప్రింగ్ ఆనియన్స్ మరియు వెల్లుల్లి రెబ్బలు వేసి మీడియం మంట మీద 1 నిమిషం పాటు వేయించాలి. తర్వాత అదే పాన్‌లో బెల్ పెప్పర్ వేసి కొన్ని సెకన్ల పాటు వేయించాలి. దానిని ఒక గిన్నెలోకి తీసుకొని చల్లార్చుకోవాలి. ఇప్పుడు ఒక మిక్సీ జార్‌లో కొబ్బరి, అల్లం, ఉప్పు వేసి.. వేయించిన ఉల్లిపాయలు, వెల్లుల్లి, మిరపకాయలు వేయాలి. కొద్దిగా నీరు పోసి ఈ మిశ్రమాన్ని చట్నీకి మెత్తగా రుబ్బుకోని ఒక కప్పులోకి తీసుకోవాలి ఇప్పుడు ఒక చిన్న బాణలిలో కొబ్బరి నూనెను వేడి చేయాలి. నూనె వేడి కాగానే ఆవాలు వేసి చిటపటలాడాలి. తర్వాత ఉరద్ పప్పు వేసి బంగారు గోధుమ రంగు వచ్చేవరకు కొన్ని సెకన్ల పాటు వేయించాలి. ఇప్పుడు తరిగిన ఉల్లిపాయ వేసుకోవాలి. చివరగా కరివేపాకు మరియు ఎండు మిరపకాయలు వేసి మరికొన్ని సెకన్ల పాటు వేయించాలి. ఈ మిశ్రమాన్ని చట్నీ మీద పోసి బాగా కలపాలి. అంతే కేరళ స్టైల్ కొబ్బరి చట్నీ సిద్ధమైనట్లే.

## బరువు తగ్గాలంటే ఉదయాన్నే

# చియా సీడ్స్ బ్రేక్‌ఫాస్ట్ తినాలి..



**బరువు అనేది ఈ మధ్య కాలంలో అత్యంత ప్రమాదకరమైన, అత్యంత చింతించాల్సిన సమస్యగా మారిపోయింది. చాలా మంది బరువు తగ్గేందుకు నానా రకాలుగా కష్టపడుతున్నారు. కొందరు డైట్స్ చేస్తుంటే మరికొందరు జిమ్‌లకు వెళ్లి కండలు కరిగిస్తున్నారు. అయినప్పటికీ వారు అనుకున్న విధాలుగా ఫలితాలు రాకపోవడంతో నిరాశ చెందుతున్నారు. అలాంటి వ్యక్తులు చియా సీడ్స్‌తో చేసే ఈ రెసిపీని తింటే కచ్చితంగా మంచి ఫలితాలను పొందుతారు. అలాగే ఎంత తిన్నా కూడా బరువు పెరగరు. ఇందులో పోషకాలు శరీర ఆకృతిని నిర్మించడంలో కూడా సహాయపడతాయి. ఇంతకీ ఈ చియా సీడ్స్‌తో బ్రేక్‌ఫాస్ట్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.**

చియా సీడ్స్‌తో బ్రేక్‌ఫాస్ట్ తయారు చేయడానికి కావాల్సిన పదార్థాలు పావు కప్పు చియా విత్తనాలు ఒక కప్పు బాదం పాలు అర టీస్పూన్ వెనిలా ఒక టేబుల్ స్పూన్ తేనె స్ట్రాబెరిలు లేదా ఏదైనా పండుకు సంబంధించిన పొడవాటి ముక్కలు చియా సీడ్స్‌తో బ్రేక్‌ఫాస్ట్ చేసుకునే విధానం ఈ చియా విత్తనాలతో బ్రేక్‌ఫాస్ట్ తయారు చేసుకోవడానికి ముందుగా ఒక గిన్నె తీసుకోవాలి. అందులో చియా విత్తనాలు, బాదం పాలు, వెనీలా క్రీమ్, తేనె వేసి బాగా కలుపుకోవాలి. ఆ ద్రావణంలో చియా విత్తనాలు బాగా కలిసిపోయే విధంగా కలుపుతూనే ఉ ండాలి. అలా మొత్తం కలిసిపోయాక ఆ మిశ్రమాన్ని అయిదు నుంచి పది నిమిషాల పాటు కదిలించకుండా అలానే వదిలేయాలి. పది నిమిషాలు పూర్తయిన తరువాత.. ఆ మిశ్రమాన్ని మరోసారి కలుపుకొని దానిని రెండు నుంచి మూడు గంటల సేపు ఫ్రిడ్జ్‌లో పెట్టుకోవాలి. ఆ తరువాత దానిని తీసుకొని అందులో కొన్ని బాదం పాలు వేసుకొని, పలుచగా చేసుకోవాలి. పై నుంచి స్ట్రాబెరీ ముక్కలు లేదా ఏదైనా పండుకు సంబంధించిన పొడవాటి ముక్కలను వేసుకోవాలి.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma